# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం | 16 | జూన్ | 2025 | పేజీలు: 6


### సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా

## పోస్టులు చేయరాదు

### బెల్లంపల్లి 1టౌన్ సీఐ దేవయ్య



**బెల్లంపల్లి, జూన్ 14(ప్రజాజ్యోతి)** సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి 1టౌన్ సీఐ దేవయ్య హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక ..మిగతా 2లో

# పుణ్య స్థానాలకు వెళ్లి పరలోకానికి

## బాసర గోదావరి నది వద్ద విషాదఛాయలు







### స్నానాలకు వెళ్లి ఐదుగురు గల్లంతు ఐదుగురు మృతి

**బాసర, జూన్ 15 (ప్రజా జ్యోతి)** బాసర పవిత్ర పుణ్యక్షేత్రమైన నిర్మల్ జిల్లాలోని బాసర గోదావరి నదిలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్నానాల కోసం హైదరాబాద్ ప్రాంతంలోని చింతల్ కు చెందిన ఐదుగురు యువకులు నదిలో వెళ్లి గల్లంతయ్యారు. నలుగురు రాకేష్ (17), వినోద్ (18), రితిక్ (18), భరత్ లు చనిపోగా మరొకరి మదన్ కోసం గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేస్తున్నారు. వివరాల్లోకెళ్తే హైదరాబాద్ కు చెందిన 18 మంది కుటుంబ సభ్యులు పవిత్ర పుణ్యక్షేత్రం బాసర అమ్మవారి దర్శనానంతరం గోదావరి నదిలో స్నానానికి వెళ్లగా నదిలో లోతైన ప్రాంతం గమనించకుండా ఐదుగురు యువకులు నీటిలో దిగి గల్లంతయ్యారు. కుటుంబ సభ్యుల కళ్ళముందే ఈ ఘటన జరుగుతున్న ఏమి చేయలేని నిస్సయ స్థితిలో ఉండిపోయారు. ఘటన స్థలంలో యాత్రికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు హుటాహుటిన గజ ఈతగాళ్లతో నలుగురి మృతదేహాలను వెలికి తీయగా మరొక యువనికోసం నదిలో గాలింపు చర్యలు చేస్తున్నారు. మృతి చెందిన వారిని అంబులెన్స్ లో ఏరియా ఆసుపత్రికి తరలించారు. అంతకుముందు నీటిలో నుంచి గజ ఈతగాళ్ళ శవాలను బయటికి తీయగా కుటుంబ సభ్యులు సిఆర్పి చేసి బ్రతికించుకోవడానికి కష్టపడుతున్న తీరు అక్కడున్న వారిని కంటతడి పెడుతుంది. ఏదేమైనాప్పటికీ వర్షాకాలం మొదట్లోనే ఇలాంటి ఘటనలు జరిగి వచ్చే భక్తులకు భయాందోళనలను కలిగింపజేస్తున్నాయని యాత్రికులు అంటున్నారు. చనిపోయిన వారందరూ ఒకే కుటుంబానికి చెందడంతో కుటుంబ సభ్యుల రోధనలు హృదయాలను కలిచివేస్తుంది.







### ఖానాపూర్ నియోజకవర్గంలో

## ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

### బొకేలు శాలువాలు తెవద్దన్న బొజ్జు పటేల్

**ఖానాపూర్ జూన్ 15 (ప్రజాజ్యోతి )** ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ జన్మదిన సందర్భంగా పలు మండలాల్లో వేడుకలు సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేయోభిలాషులు అభిమానులు జరపనున్నారు అయితే తన పుట్టినరోజు సందర్భంగా పేదలకు బట్టలు విద్యార్థులకు పెన్నులు నోటు పుస్తకాలు ఇతర సహాయ సహకారాలతో పాటు ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ రక్తదానం చేయాలని బొకేలు శాలువాలు తేరాదని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కార్యకర్తలను నాయకులను ఆదేశించారు సోమవారం ఉదయం హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికలిసి జన్మదిన శుభాకాంక్షలు తీసుకొని ఖానాపూర్ నియోజకవర్గానికి బయలుదేర నున్నట్లు తెలిసింది సాయంత్రం 7గంటలకు నియోజకవర్గం చేరుకొని ఇంద్రవెల్లి, ఉట్నూర్, సిరికొండ, మండలాల కార్యకర్తలతో ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలలో పాల్గొంటారు రాత్రి 9 గంటలకు ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్,జన్నారం మండలాల కార్యకర్తలతో జన్మదిన వేడుకలు నిర్వహించబడతాయని ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు సునీల్ సమాచార నిమిత్తం నియోజకవర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు అధికార అనధికారులకు శ్రేయోభిలాషులకు తెలిపారు





### వర్షాలు కురవాలి..

## పంటలు బాగా పండాలి

-వరుణ దేవా కరుణించవా -వానలు సమృద్ధిగా కురిపించు

-పచ్చని పాడిపంటలతో కళకళలాడించు -మున్నూరు కాపులు నెత్తిన ఎత్తిరి బోనాలు

-పోచమ్మ చల్లని చూపు చూపవమ్మ-జనం మురవాలి ఆనందాలు వెల్లి విరియాలి

-అందుకోవమ్మా పరమన్న ప్రసాదాలు -అన్నదాతలను ఆశీర్వదించు

-బోథ్ మున్నూరు కాపు సంఘం

2



# నిర్మల్ జిల్లా బాసరలో విషాదం

**పుణ్య క్షేత్రంలో స్నానానికి వెళ్ళి ఐదుగురు మృత్యువాత**

**అనుమతి ఉన్న స్నాన ఘాట్ లో భక్తులు స్నానం ఆచరించాలి**

**జిల్లా ఎస్పీ డా.జి జానకి షర్మిల**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 15 (ప్రజాజ్యోతి )** నిర్మల్ జిల్లాలోని బాసర పుణ్యక్షేత్ర దర్శనానికి వెళ్లి నది స్నానం ఆచరించడానికి వెళ్ళి ఐదుగురు యువకులు నది లో మునిగి మరణించడం బాధాకరమని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల అన్నారు ఇందులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు, మిగతా ఇద్దరు వీరి సమీప బంధువులు ఉండటం వల్ల కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది హైదరాబాద్ చింతల్ మరియు దిల్సుక్ నగర్ కి చెందిన 18 మంది బాసర పుణ్యక్షేత్ర దర్శనానికి వెళ్లారు అందులో భాగంగా నది స్నానం ఆచరించడానికి బోట్ లో నది మధ్యలో గల దీవి లాంటి ప్రాంతానికి వెళ్ళి అక్కడ దిగి స్నానం చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా కాలు జారి అక్కడున్న లోతులోకి మునిగి మరణించడం జరిగింది. మృతులు రాకేశ్ (20), మధన్ (18), భరత్(16), వినోద్ (19) మరియు హ్రితిక్ (22). ముఖ్యంగా భక్తులు అనుమతి ఉన్న స్నాన ఘాట్ లల్లో మాత్రమే స్నానం చేయాలి అంతే తప్ప నది లో ఎక్కడ పడితే అక్కడ స్నానాలు చేయకూడదు.కావున భక్తులందరూ జరుగుతున్న ప్రమాదాల్ని దృష్టి లో ఉంచుకొని జాగ్రత్త వహించాలని ఎస్పీ సూచించారు. బాసర నది ప్రమాదం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల దీనిపై సమీక్షించారు, ఏఎస్పీ అవినాష్ కుమార్, సిఐ మల్లేష్ (ముధోల్), ఎస్సై శ్రీనివాసులతో కలిపి ఈ కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నదిలో అనుమతి ఉన్న స్నాన ఘాట్ లో మాత్రమే భక్తులు స్నానాలు చేసే లాగా చర్యలు తీసుకోవాలని, అనుమతి లేని ప్రదేశాల్లో ప్రమాదకరం గా ఉన్న ప్రదేశాల్లో భక్తులు స్నానానికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డా.జి జానకి షర్మిల ఆదేశించారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్

**అదాలత్ లో 2923 కేసుల పరిష్కారం**

**నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 15 (ప్రజాజ్యోతి )** శనివారం జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా నిర్మల్ జిల్లా పరిధి లో 2923 కేసులు పరిష్కరించబడ్డాయని ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల అన్నారు వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై అండర్ ఇన్వెస్టిగేషన్ కోర్టు విచారణలో ఉన్న ( కాంఫౌండబుల్) ఐపీసీ కేసులు 412ఇ-పెట్టీ కేసులు 44 డ్రంక్ %డ% డ్రైవ్ కేసులు 2467కాగా మొత్తం 2923 కేసులు రాజి మార్గంలో పరిష్కరించబడడం శుభదాయకమన్నారు సైబర్ నేరాలకు సంబందించి నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 59 కేసులలో బాధితులకు 6,లక్షల 27వెల 745 రూపాయలు రిఫండ్ చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ జి జానకి షర్మిలతెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో వివిధ రాజీ పడదగిన కేసులలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా షెడ్యూల్ ప్రకారం, రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి గత 15 రోజుల్లో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి అవగాహనా కల్పించి నిర్మల్ జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ లో 2923కేసులు పరిష్కరించడం జరిగిందని, కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని,కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ జి జానకి షర్మిల అభినందించారు.

# కలకలం రేపిన మాజీ ఎంపీపీ కిడ్నాప్

**పాత డ్రైవరే సూత్రధారి**

**ఖానాపూర్ జూన్ 15 (ప్రజాజ్యోతి)** నిర్మల్ జిల్లా మామడ మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ నాయకులు చిక్యాల హరీష్ రావు కిడ్నాప్ నిర్మల్ జిల్లాలో కలకలం రేపింది హరీష్ రావు స్వస్థలం మామడ మండలంలోని పొన్కల్ గ్రామం లోని తన సొంత ఇంటిలో ఉండగా శనివారం అర్ధరాత్రి ఆదివారం రెండు గంటల సమయంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి వెళ్లి బెదిరించి అతడి సొంత వాహనంలోనే అపహరించి కిడ్నాప్ చేసి మూడు కోట్లు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ వైపు తీసుకెళ్లారు ఈ క్రమంలో తూప్రాన్ చెక్ పోస్ట్ టోల్గేట్ వద్ద వాహనం టోల్ టాక్స్ కొరకు నిలపడంతో అందులో నుంచి చాకచక్యంగా మాజీ ఎంపీపీ హరీష్ రావు తప్పించుకుని పరిగెత్తాడు అనంతరం తుప్రాన్ పోలీస్ స్టేషన్ కు చేరుకొగా తూప్రాన్ పోలీసులు రంగంలోకి దిగి కిడ్నాప్ జరిగిన సంఘటన గురించి ఆరా తీసి హరీష్ రావును కుటుంబ సభ్యులకు అప్పగించారు జరిగిన సంఘటన గురించి హరీష్ రావు స్నేహితులకు ఫోన్ ద్వారా తాను క్షేమంగా ఉన్నానని సమాచారం అందించారు జిల్లాలో సంచలం సృష్టించిన ఈ కిడ్నాప్ కు హరీష్ రావు పాత డ్రైవరే సూత్రధారని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది పాత డ్రైవర్ కూడా పొనకల్ గ్రామానికి చెందినవాడుకాగా ప్రస్తుతం బైంసాలో ఉన్నట్లు పోలీసుల ద్వారా తెలిసింది హరీష్ రావును ఎందుకు కిడ్నాప్ చేశారు కిడ్నాప్ కారణాలేంటి కిడ్నాప్ చేసింది ఎవరు పూర్తి విషయాలపైనిర్మల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు





# పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**బేజ్జూర్ జూన్15(ప్రజాజ్యోతి)** మండలంలోని సల్గుపల్లి గ్రామంలో సిపిఆర్.సైబర్ నేరలు.నకిలీ.విత్తనల గురించి అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు.ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఈకార్యక్రమన్ని ఏర్పాటు చేసామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎ.ఎస్సై.మెహన్. పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## సిడబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో రైతులకు

# చిరుధాన్య విత్తనాల పంపిణీ

**జైనూర్,జూన్ 15 (ప్రజా జ్యోతి)** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని ఉషెగావ్ గ్రామంలో సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ( సిడబ్ల్యూఎస్ )సంస్థ ఆధ్వర్యంలో ఆదివాసీ మహిళా రైతులకు ఉచితంగా ఆదివారం పెసర్లు,కందులు, మినుములు విత్తనాలను సెంటర్ ఫర్ వరల్డ్ సాలిడారిటీ సంస్థ మండల ఎఫ్.ఇ.డబ్లు హన్వతే దిగంబర్, ఉద్యోగులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా దిగంబర్ మాట్లాడుతూ ఆదివాసీ మహిళా రైతులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని రైతులందరూ సేంద్రియ వ్యవసాయం చేయుటకు మొగ్గుచూపాలిలని ఆయన కోరారు. తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలను పొందాలని అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక గ్రామ పటేల్ పెందూర్ అమృత్ రావు,రైతులు సూర్యభాన్,భీం బాయి,పారు బాయి,రుక్మా బాయి,నిరాజ బాయి,సంస్థ వాలంటీర్లు పేందుర్ దివ్యజ్యోతి,మెస్రం రాజేరాం,నగేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలి.. పంటలు బాగా పండాలి

**బోథ్, జూన్ 15 (ప్రజా జ్యోతి)** ఈ ఏడాది వర్షాలు బాగా కురవాలని పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ బోథ్ పట్టణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని పోచమ్మ ఆలయాల్లో బోనాలు సమర్పించారు. ముందుగా సంఘం సభ్యులు, మహిళలు గ్రామంలోని పలు వీధుల గుండా బోనాలతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. మేకలను బలిచ్చారు. పోచమ్మకు నైవేద్య ప్రసాదాలతో బోనాలను సమర్పించారు. శివసత్తుల పూనకాలు పోతరాజుల నాట్యాలతో చప్పట్లు తాళాలు తప్పెట దరువులతో వీధుల గుండా నెత్తిన బోనాలతో అమ్మను కొలుస్తూ సాగారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మల్లెపూల శివారెడ్డి, ఉపాధ్యక్షులు మల్లెపూల మహేందర్, ప్రధాన కార్యదర్శి బోనగిరి కార్తీక్, కోశాధికారి బారె గోవర్ధన్, లీగల్ అడ్వైసర్ కుమ్మరి విజయ్ కుమార్, సభ్యులు పోతరెడ్డి, విడిసి అధ్యక్షుడు అల్లకొండ పోతన్న, అర్టివి ప్రసాద్, కుమ్మరి చంద్ర శేఖర్, అడప రాజేశ్వర్, సభ్యులు ,మహిళలకు పాల్గొన్నారు.



# ఖానాపూర్‌లో సత్య సాయి శతాబ్ది జన్మదిన వేడుక

**ఖానాపూర్ జూన్ 15 (ప్రజాజ్యోతి)** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతాబ్ది జన్మదిన 100 పుట్టినరోజు సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ రామాలయంలో ఆదివారం భజన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సత్య సాయి భక్తి పాటలతో పాటు ఆయన వృత్తాంతాన్ని జిల్లా సత్యసాయిసేవ అధ్యక్షులు భీమ్ సింగ్ ఖానాపూర్ ప్రాంత సత్యసాయి సేవా సంఘ సభ్యులు చిక్యాల రత్నాకర్ రావులు వివరించారు అనంతరం శ్రీరామ్ నగర్ లోని ఇంటింటికి వెళ్లి సత్యసాయిబాబా ఫోటోను బహూకరించారు భజన కార్యక్రమంలో ఘంటసాల గంగాధర్ పాల గంగాధర్ శంకర్ రాజన్న శ్రీకాంత్ తదితర మహిళ భక్తులు పాల్గొన్నారు శ్రీ పుట్టపర్తి సత్యసాయి బాబా సేవా సంఘం ద్వారా ప్రతియత వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా చలికాలంలో దుప్పట్లు వివిధ బాధితులకు ఆర్థిక వస్తు సామాగ్రిని సమకూర్చడం ఆనవాయతిగా నిర్వహిస్తారు



# ప్రజా ప్రభుత్వమా.. పైకం

**-నాడు రైతుల జోరుగా జొన్నల తూకం**

**-నేడు జనం హెూరు పోరు-పైసలు రాక పరేషాన్**

**-అన్నదాతల ఆవేదనను అర్థం చేసుకోండి**

**-ముందే ఖరీఫ్ సీజన్ కష్టాలుకరుణించు ప్రభుత్వమా?**

**-కాసుల లేక కటకట కన్నీళ్లు-కలెక్టరేట్ ముట్టడిస్తాం**

**-బోథ్ ప్రాంత రైతులు**

**బోథ్, జూన్ 15 (ప్రజా జ్యోతి)** వారం రోజుల్లో జొన్నల డబ్బులు, రైతు భరోసా జమ చేయకపోతే జిల్లా వ్యాప్తంగా మహాధర్నాతో కలక్టరేట్ ను ముట్టడిసస్తాం అని బోథ్ మండల రైతులు పేర్కొన్నారు. ప్రభుత్వం మరో వారం రోజుల్లో జొన్నల డబ్బులను రైతుల ఖాతాల్లో వేయకపోతే జిల్లా లోని అన్ని గ్రామాల రైతులంతా కలిసి మహా ధర్నా నిర్వహిస్తామని, కలక్టరేట్ ను ముట్టడిస్తామని.. రైతులంతా కలిసి తీర్మానించారు. ఆదివారం రైతులందరం కలిసి సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు తీర్మానాలు చేయడం జరిగింది. ఇప్పటికే రైతు భరోసా సక్రమంగా రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో , జొన్నలను అమ్మి నెలన్నర గడుస్తున్నా ప్రభుత్వం ఇప్పటికి డబ్బులు జమ చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం దుక్కి దున్ని విత్తనాలు వేసే సమయంలో, చేతిలో చిల్లి గవ్వలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టాల్సిన పరిస్థితి దాపురమైంది. కాబట్టి ప్రభుత్వం స్పందించి జొన్నల డబ్బులను వెంటనే ఖాతాలో వేయాలి. అలాగే ప్రభుత్వం ఏర్పడిన నుండి ఇప్పటి వరకు రైతు భరోసా డబ్బులను విడుదల చేయకుండా రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వెంటనే రైతు భరోసా డబ్బులను ఖాతాలో వేయాలని రైతులమంతా తీర్మానించడం జరిగింది. లేకపోతే మెరుపు ధర్నాను నిర్వహిస్తామని తీర్మానించడం జరిగింది.



## మా కరెంటు కష్టాలు తిరేదేన్నడో

**కరెంటు లేక అనేక రోజుల నుంచి ఇబ్బంది పడుతున్న**
**పేద ప్రజలకు అండగా నిలిచినా బిజెపి మండల అధ్యక్షులు**
**భిక్కు రాథోడ్**

**నార్నూర్ జూన్ 15(ప్రజా జ్యోతి)** మండలంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ సహకారముతో గత కెసిఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ ఇళ్లను మంజూరు చేసింది అయినా ఇప్పటి వరకు పూర్తి చేయకుండానే పేద ప్రజలకు ఆ ఇళ్లను ఇవ్వడం జరిగింది కనీస మౌలిక వసతులు కల్పించని అప్పటి కెసిఆర్ గారి ప్రభుత్వం ఇప్పటికైనా అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టి నీటి సౌకర్యం కరెంటు సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు ప్రతిక్షణం రాత్రి సమయాలలో ఏ వైపు నుంచి ప్రాణహాని వస్తుందోనని భయభ్రాంతులకు గురవుతున్న డబుల్ బెడ్ వాసుల కరెంటు కష్టాలని తీర్చాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు

## ఇద్దరు వడ్డీ వ్యాపారుల అరేస్ట్, రిమాండ్

**ఇచ్చోడ సిఐ బి.రాజు**



**ఇచ్చోడ రూరల్, జూన్ 15, (ప్రజా జ్యోతి)** నిబంధనలకు విరుద్ధంగా అధి క వడ్డీ వసూలు చేస్తూ అ మా యక ప్రజలను మోసం చేస్తున్న ఇద్దరు వడ్డీ వ్యాపారుల ను అరేస్ట్ చేసి రిమాండ్ కు తర లించి నట్టు ఇచ్చోడ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.రాజు తె లిపారు. గత 12 న ఆమ్ టే జ్ఞానేశ్వర్ అను వ్యక్తి పాన్ పట్టె సురేష్ వద్ద రవి అను వ్యక్తి కి సంబంధించిన ఐదు లక్షల (5,00,000) రూపాయలకు ష్యూరిటి కింద బాండ్ పేపర్ రాసి ఇవ్వగా అట్టి రూ 5,00, 000 రూపాయలు ముట్టినప్ప టికి ఇంకా డబ్బులు రావాలని దౌర్జన్యానికి పాల్పడి తన స్యూ రిటీ చెక్ లోనూ తిరిగి ఇవ్వని పాన్ పట్టె సురేష్, పాన్ పట్టె శుభాష్ లపై పిర్యాదు గత 13 న ఇవ్వగా అట్టి దౌర్జన్యానికి పాల్పడిన వారిపై కేసు నమో దు చేసి, అరేస్ట్ చేసి రిమాండ్ కు తరలించి నట్టు తెలిపారు. పాన్ పట్టే సురేష్, పాన్ పట్టే శుభాష్ లను రిమాండ్ కి తర లించామని ఇచ్చోడ సీఐ బి రాజు ఒక ప్రకటనలో తెలిపా రు.

## వేములవాడ బస్సును వినియోగించుకోవాలి




**ఖానాపూర్ జూన్ 15 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ ప్రాంత ప్రయాణికులు వేములవాడ బస్సు వినియోగించు కోవాలని నిర్మల్ డిపో ఆర్టీసీ మేనేజర్ కోరుతున్నారు నిర్మల్ డిపోకు చెందిన ఈ బస్సు సర్వీసు ఖానాపూర్ ప్రయాణ ప్రాంగణం నుండి ప్రతిరోజుఉదయం 8 గంటల 45 నిమిషాలకు బయలుదేరుతుందని తెలిపారు ఈ సర్వీస్ ఖానా పూర్ మెట్పల్లి కోరుట్ల రుద్రంగి మీదుగా వేములవాడ చేరుకుంటుందన్నారు పుణ్యక్షేత్రాల్లో అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శించుకోవచ్చని కోరారు

# 24 గంటల్లో దోపిడి కేసును ఛేదించిన పోలీసులు

**ఓ ముఠా ముఖ్య సభ్యుని అరెస్టు**
**ఆదిలాబాద్ రెండవ పట్టణ సీఐ సిహెచ్ కరుణాకర్ రావు**
**24 గంటల్లో రెండు దొంగత నా లు చేసిన నిందితుడు అరెస్ట్**
**శనివారం అర్ధరాత్రి రెండు గం టల సమయంలో చౌడేశ్వరి మాత ఆలయంలో ముఠాతో దోపిడి,**
**ఆదివారం రాత్రి వడ్డెర కాల నీలో ఒంటరిగా దొంగతనంకు యత్నం**
**ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు నమో దు**
**గంజాయి మత్తుకు బానిసై నే రాలకు పాల్పడుతున్న వ్యక్తి**
**దోపిడి కి పాల్పడిన ఒక కత్తి, ఒక సెల్ ఫోన్, గంజాయి పరి కరం, వెయ్యి రూపాయల నగ దు స్వాధీనం**
**జైలు శిక్ష నుండి విడుదలైన నాలుగు రోజుల వ్యవధిలోనే మళ్లీ నేరాలకు పాల్పడిన నిందితుడు**




**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 15, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలోని చి లుకూరి లక్ష్మీ నగర్ కు చెందిన నిందితుడు షేక్ సమీర్ %ం/శీ% షే క్ హసన్ ఈ వారమే ఒక సంవ త్సరం జైలు శిక్ష తర్వాత నిజా మాబాద్ జైలు నుండి విడుద లై, గంజాయి కి బానిసై శనివా రం ఉదయం రెండు గంటల సమయంలో స్థానిక చౌడేశ్వరి మాత ఆలయంలో ముఠా స భ్యులైన క్రాంతి నగర్ కు చెంది న షేక్ అయాన్, మహారాష్ట్ర కు చెందిన రాహుల్ అనే ము గ్గురు కలిసి ఆలయంలో వాచ్మె న్ వద్ద కత్తి చూపించి అతని వద్ద □3,000 నగదు,చౌడేశ్వరి ఆలయం లోపల బీరువాలో గ ల మూడు గ్రాముల ముక్కు పుడకను దొంగలించుకుని పో యాడని ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చే సిన సమావేశంలో సిఐ సిహెచ్ కరుణాకర్ రావు తెలియజేశా రు. ఈ ముఠా సభ్యులలో కీల కంగా వ్యవహరిస్తున్న షేక్ స మీర్ చౌడేశ్వరి మాత ఆల యంలో దొంగతనం దోపిడీకి పాల్పడిన తర్వాత ఈరోజు ఒంటరిగా వడ్డెర కాలనీలో దొంగతనానికి ప్రయత్నించా డు, యజమానులు చప్పుడు కావడంతో ఇంటి లోపలి లైట్లు వేయగా వారిని నెట్టివేసి పారిపోయినాడు అని తెలిపా రు. ఇతను గంజాయి సేవిస్తూ దోపిడీలకు దొంగతనాలకు పా ల్పడుతున్నాడని తెలిపారు. ఇతనిపై గంజాయి టెస్ట్ నిర్వ హించగా, గంజాయి తాగినట్టు ధ్రువీకరణ కావడంతో అతనిపై గంజాయి కేసు కూడా నమోదు చేసినట్టు తెలిపారు. ముఠా సభ్యులలో మిగిలిన ఇద్దరు పరారీలో ఉన్నట్టు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యుడు హెూమయ ఫిర్యాదుతో ఆది లాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి వి చారణ చేపట్టగా ఆదివారం ఉదయం రైల్వే స్టేషన్ లో అను మానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అతను షేక్ సమీ ర్ గా తేలడంతో, అతను అన్ని నేరాలు చేసినట్టు ఒప్పుకున్నా రు అని తెలిపారు. ఇతని వద్ద నుండి ఒక చిన్న కత్తి, గంజా యి తాగే పరికరం, వెయ్యి రూ పాయల నగదు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్టు తెలి పారు. జైలను శిక్ష అనుభవించి విడుదలైన మూడు రోజుల వ్య వదిలోని తిరిగి నేరాలకు పా ల్పడుతూ ఎలాంటి పశ్చాత్తా పం లేకుండా ముఖ్యంగా ఆల యాలలో దొంగతనాలను నిర్వ హిస్తూ నేరాలకు పాల్పడుతు న్న నిందితుడు అని తెలిపారు. మిగిలిన ముఠా సభ్యులను అరెస్ట్ చేయడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ విష్ణు ప్రకాష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో అత్యధిక రక్త నిలువలు సేకరించిన మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీకి అవార్డు

**రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా**
**ప్రముఖులకు అవార్డులు**

**బెల్లంపల్లి, జూన్ 15(ప్రజాజ్యోతి)** దినోత్సవం పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్ రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు జిష్ణు దేవ వర్మ ముఖ్య అతిథిగా రాజ్ భవన్ సంస్కృతి హాల్లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా శాఖ కమిటీ సభ్యులు అవార్డు స్వీకరించారు. కాగా ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు నిర్వహించబడిన రక్తదాన శిబిరాలలో అత్యధిక రక్తం యూనిట్లు సేకరించినందుకుగాను ప్రభుత్వ రంగ సంస్థ కేటగిరీలో రామగుండం పోలీస్ కమిషనర్, ప్రైవేట్ రంగ సంస్థ కేటగిరీలో ఓరియంట్ సిమెంట్ కంపెనీ దేవాపూర్, తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక రక్తదాన శిబిరాలు నిర్వహించి అత్యధిక రక్త నిల్వలు సేకరించి రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలిచినందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల రక్త నిధి సెంటర్ కు అత్యుత్తమ అవార్డులను రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. మధుసూదన్ రెడ్డి, మంచిర్యాల జిల్లా చైర్మన్ కె.భాస్కర్ రెడ్డి, కార్యవర్గ సభ్యుడు సురభి శరత్ కుమార్ స్వీకరించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్/ప్రిన్సిపల్ సెక్రెటరీ టు గవర్నర్ ఎం. దాన కిషోర్ ఐఏఎస్,జాయింట్ సెక్రటరీ టు గవర్నర్ భవాని శంకర్, రెడ్ క్రాస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సీఈవో శ్రీరాములు,రెడ్ క్రాస్ రాష్ట్ర కోశాధికారి ఓ.శ్రీనివాస్ రెడ్డివివిధ జిల్లాల చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అవార్డు గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో కత్తులతో పోస్ట్ పెట్టిన వ్యక్తి అరెస్ట్

**ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి**
**నిందితుడు ధన్గట్ సుధీర్, అరెస్టు రిమాండ్.. ఇదివరకే ఇతని పై 9 కేసులు నమోదు**
**మావలలో పశువుల వాహనా న్ని బెదిరించిన కేసు అయిన ప్పటినుండి పరారీ**
**ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి మహారాష్ట్ర గడ్చిరోలి లో నింది తున్ని పట్టుకున్న జిల్లా పోలీసు లు**
**నిందితుడి వద్ద నుండి ఒక తల్వార్ స్వాధీనం**
**ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా, పబ్లిక్ స్థలాలలో కత్తులతో, డా గర్లతో ప్రదర్శన లు చేసి సోషల్ మీడియాలో పోస్టులు.. నిందితుడి పై త్వరలో రౌడీ షీట్ ఓపెన్**

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 15, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణం కొత్త కు మ్మరివాడకు చెందిన నిందితు డు ధన్గట్ సుధీర్ గత మూడు నెలల క్రితం ఆదిలాబాద్ జిల్లా లోని మావల లో పశువుల వా హనాన్ని ఆపి వాహన యజ మానిని చంపుతానని బెదిరిం చి, డబ్బులు వసూలు చేసి దౌ ర్జన్యం చేసిన కేసులో పరారీలో ఉన్నారని, అదేవిధంగా సోషల్ మీడియాలో కత్తులతో, డాగర్ల తో ప్రజలను భయ భ్రాంతుల కు గురి చేసేలా శాంతి భద్రత ల సమస్యలను తలెత్తెల ప్రయ త్నించినందుకు ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిందని. ఈ సందర్భంగా ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి పాత్రిక సమావేశం ఏర్పాటు చేసి వివ రాలను వెల్లడించారు, పబ్లిక్ స్థలాలలో కత్తులతో ప్రదర్శన లు చేసి, పుట్టిన రోజు వేడుక లను నిర్వహించుకొని, ప్రజల ను భయభ్రాంతులకు గురి చేసే లా ఉండే వీడియోలను సోషల్ మీడియాలో పోస్టులు పెడు తూ ఉన్న వారిపై కఠిన చర్య లు తీసుకుంటామని తెలిపా రు. నిందితుడు గతంలో పశు వుల వాహనం వద్ద డబ్బులు, దౌర్జన్యం చేసిన కేసు, సోషల్ మీడియాలో కత్తులతో ప్రజల ను భయభ్రాంతులను గురి చే సేలా ఉన్న కేసు, స్థానిక ఎగ్జిబి షన్ యజమాని వద్ద డబ్బుల ను దౌర్జన్యంతో అడిగిన కేసు, పట్టణంలో మొత్తం తొమ్మిది కేసులో నమోదు అయినదని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై రౌడీ షీ ట్లు ఓపెన్ చేసి తగు చర్యలు తీసుకోవడం పడుతుందని తెలిపారు. ఇతనిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదే శాల మేరకు ఆదివారం ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి మహా రాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా ఐరి తాండకు సంబంధించిన ఆళ్ల పల్లి అనే గ్రామంలో పట్టుకోవ డం జరిగిందని, అతనిని అరె స్టు చేసి రిమాండ్ కు తరలించ డం జరిగిందని తెలిపారు. ఇత ని వద్ద నుండి సోషల్ మీడి యా లో పోస్టులు పెట్టిన కత్తిని స్వాధీనం చేసుకోవడం జరి గిం దని తెలిపారు. ఈ పాత్రిక స మావేశంలో ఆదిలాబాద్ ఒక టో పట్టణ సిఐ బి సునీల్ కు మార్, మావల సీఐ కె స్వామి పాల్గొన్నారు.






## నిర్మల్‌కు చెందిన డాక్టర్ చంద్రిక కాసావార్‌కి సుమన్ టీవీ అవార్డ్

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 15, (ప్రజా జ్యోతి) నిర్మల్ కు చెందిన ప్రముఖ గైన కాలజిస్ట్, సంతాన సాఫల్య ని పుణురాలు డాక్టర్ చంద్రిక కా సావార్ కి సుమన్ టివి అవా ర్డు లభించింది. ఆమె పేద ప్రజ ల కు అందిస్తున్న సేవలను గు ర్తిస్తూ సుమన్ టీవీ యజమా న్యం ఆమెకు రాష్ట్ర స్థాయి అ వార్డు ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె ను ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ హెచ్ ఐ సీ సీ సిటీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశి ష్ట సేవలు అందించిన డాక్టర్లకు సుమన్ టీవీ యాజమాన్యం అ వార్డులతో సత్కరించింది. నిర్మ ల్ పట్టణం లోని దేవిభాయి హా స్పిటల్ కు చెందిన డాక్టర్ చం ద్రిక కాసావార్ సంతాన సాఫ ల్య నిపుణు రాలిగా ఎంతోమం ది పిల్లలు లేని దంపతులకు తన ట్రీట్మెంట్ ద్వారాసంతానం కలిగే విధంగా చేస్తున్నారు. అ దేవిధంగా సామాజిక మా ధ్య మాలైన ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ ద్వారా ఎంతో మంది దూర ప్రాంతాల వారికి సలహా లు, సూచనలు ఇస్తూ పిల్లలు లేని వారికి ఆన్లైన్ ద్వారా కన్స ల్టెన్సీ చేస్తున్నారు. ఈ అవార్డు దక్కడం వల్ల స్థానిక పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆమె ను అభినందిస్తూ, శుభా కాంక్షలు తెలుపుతున్నారు.



## మానవత్వం చాటుకున్న ఉద్యమ కెరటం రిపోర్టర్

### క్షయగాత్రులను తక్షణమే హాస్పిటలకు చేర్పించి మానవ దృక్పథంతో కాపాడిన జర్నలిస్టు.

వాంకిడి,జూన్ 15( ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో జాతరహాదారిపై ఆసిఫాబాద్ నుంచి ద్విచక్ర వాహనంపై వస్తున్న , తన తండ్రి తో పాటు కుమార్తె కుమారులు, ముగ్గురు వ్యక్తులు ఆసిఫాబాద్ నుండి రాజుల వైపు వెళ్తున్న క్రమంలో వాంకిడి ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో వాహనం నడుపుతున్న తండ్రి కళ్ళు తిమ్మిరులు చెందానంతో చెదిరించడంతో ఆకస్మితంగా జాతీయ రహదారిపై ఉన్న డివిడెర్ను ఢీకొడంతో పడి ఉన్న క్షయ గాత్రులను సమీపంలో ఉన్న ఉద్యమ కెరటం రిపోర్టర్ విభూతి శివశంకర్ బాధిత వ్యక్తులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, చికిత్స చేయించి, సంబంధిత కుటుంబ సభ్యులకు చ రవాణి ద్వారా తెలిపి, మానవత్వం చాటుకున్నారు.. జాతరహాదారిపై స్పృహ కోల్పోయిన ముగ్గురు వ్యక్తులను ఆసుపత్రికి తరలించి, చికిత్స చేయించి, తమ సంబంధిత బంధువులకు తెలియజేయించి, మానవత్వం చాటుకున్న పొద్దున కెరటం రిపోర్టర్ శివ శంకర్ గ్రామ ప్రజలు అభినందించారు.

# సీతక్కను యధావిధిగా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రిగా కొనసాగించాలి

### తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్



ఆదిలాబాద్ బ్యూరో జూన్ 15, (ప్రజా జ్యోతి) ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇ న్చార్జి మంత్రి గా ఆదివాసి ము ద్దు బిడ్డ, ఆడబిడ్డ ధనసరి అన సూయ సీతక్కనే యధావిధిగా కొనసాగించాలని తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెం ట్ గోడం గణేష్ డిమాండ్ చేశా రు.అదిలాబాద్ జిల్లా మావల మండలం కొమురం భీం కాలనీ లో స్థానిక ఆది వాసీలతో ఆది వారం ఏర్పాటు చేసిన సమావే శం లో తుడుం దెబ్బ రాష్ట్ర వ ర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ మాట్లాడుతూ అదిలాబాద్ జి ల్లా అంటేనే ఆదివాసీల జిల్లా అని చెప్పే పాలక ప్రభుత్వాలు ఆదివాసీలు ఇప్పుడిప్పుడే రా జకీయంగా మరీ ముఖ్యంగా ఆదివాసి మహిళలు ముందు కు వచ్చి రాజకీయంగా తనకు తాను అభివృద్ధి చెంది ఆకా శంలో సగం, పోరాటంలో సగం భాగం అంటూ రాజకీయాల్లో తమదైన ముద్ర వేసి తెలంగా ణ రాష్ట్రంలోనే ఆదివాసీ మహి ళలలోనే ధనసరి సీతక్క ఒకరు అని అన్నారు. అడివి తల్లి ము ద్దుబిడ్డ, ఆదివాసీల ఆశాజ్యో తి, ఆడబిడ్డ ధనసరి అనసూ య అలియాస్ సీతక్క ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమై, వారి మన్ననలను పొందుతూ ముఖ్యంగా ఆదివాసీల సం స్కృతి సాంప్రదాయాలు, ఆచా ర వ్యవహారాలుతో పాటు ఆది వాసి చట్టాలు, హక్కులు, ఆది వాసీల సమస్యలపై పూర్తిగా అవగాహన ఉండి ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న మంత్రి సీతక్క ను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా తొలగించ డం సమంజసం కాదన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యల ను ఇప్పుడిప్పుడే పరిష్కారాని కి కృషి చేస్తున్న ధనసరి సీతక్క స్థానంని మార్చడం ఆదివాసు లను అవమాన పరచడమే అ వుతుందని అన్నారు. ఆదివాసీ లను అభివృద్ధికి ఆమడ దూ రంలో ఉంచడమే అవుతుంద ని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ను ఈ పాటికె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దత్తత తీసుకున్నా రు.కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వం, తెలంగాణ రాష్ట్ర ము ఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అణగారిన వ ర్గాల ప్రజల అభివృద్ధిని కోరు కునేవారని, అయితే ధనసరి సీతక్క విషయంలో పునరాలో చన చేసి సీతక్క ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా కొనసాగించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర క మిటీ తరపున తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమం లో వెట్టి మనోజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, గోడం రేణుక ఆది వాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు,ఉయిక ఇందిర ఆదివాసి మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు,ఆత్రం గణపతి అదిలాబాద్ డివిజన్ కమిటీ ఉపాధ్యక్షులు, వేడమ ముకుందరావు మావల మం డల అధ్యక్షుడు,తోడం ప్రకాష్, కుడమేత జంగు,కంర గోవింద రావ్,గేడం గణేష్, గేడంశ్యాం రావు, కనక మనోహర్,మడావి దశరథ్, వేట్టి బాలు, సి డాం శ్రీ నివాస్ తదితరులు పాల్గొన్నా రు.

## మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం

### ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

### మృతుల కుటుంబాలను చూసి కన్నీరు పెట్టుకున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి



వాంకిడి జూన్ 15 ప్రజాజ్యోతి ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని గాదిగూడ మండలం పిప్పిరి గ్రామంలో ఇటీవలే ప్రమాదవశాత్తు పిడుగు పాటుకు గురై మరణించిన కుటుంబాల నివాసానికి వెళ్లి మరణించిన వారికి నివాళులు అర్పించి వారి ఆత్మ కు శాంతి కలగాలని ప్రార్ధన చేసిన స్థానిక ఎమ్మెల్యే అనంతరం ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ ఇటీవల వ్యవసాయ భూమి లో పత్తి విత్తనాలు పెడుతున్న సమయం లో వాన మెరుపులతో ఆకస్మాత్తుగా పిడుగులు పడటం రైతు కుటుంబాలు మరణించడం, మరి కొందరు గాయపడటం చాలా బాధాకరం ఈ ఘటన జరగడం తో తీవ్ర మనస్థాపానికి గురయ్యాను ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తగా ఉండాలని,మరణించిన రైతుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే ఎక్స్ గ్రెషియా అందించాలని బిఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిన రైతు భీమా రైతు భరోసా ఇచ్చి కుటుంబం లో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వారి కుటుంబాలను పరామర్శించి,మనో ధైర్యం నింపి ప్రగడసానుభూతి తెలిపారు కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మర్సకొలా సరస్వతి మండల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వెంటనే డ్రైనేజ్ పనులను, చేపట్టి, ఎస్సీ కాలనీవాసుల బాధను తీరుస్తాం

### గుర్నూలే నారాయణ

వాంకిడి, జూన్ 15( ప్రజా జ్యోతి ) వాంకుడి మండలంలోని బంబర ఎస్సీ కాలనీలో గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు 24 కుటుంబాలు జల దిగ్బంధంలో ఉండడం చూస్తే బాధ కలిగిస్తుంది, వార్తను చూసి ఆదివారం రోజు జిల్లా నాయకుల ఆదేశాల మేరకు ఎస్సీ కాలనీని, సందర్శించి, వరద బాధితులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని, శ్వాసత డ్రైనేజ్ పనులు చేపడతామని, ఆయన హామీ ఇచ్చారు, ఈ డ్రైనేజీ పనులకు గత ప్రభుత్వంలో మాజీ సర్పంచ్ గా పనిచేస్తున్న వ్యక్తి డ్రైనేజ్ పనులను అడ్డుకుంటున్నారని, తెలిసి, కాలనీ వాసులకు మనోధైర్యాన్ని కల్పించి, వారం రోజుల్లో డ్రైనేజీ పనులను చేపడతామని ఆయన కాలనీవాసుల సమక్షంలో హామీ ఇచ్చారు.



# చైల్డ్ పోర్న్ వీడియోలు చూసినా, సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసినా కఠిన చర్యలు

**జిల్లాలో చైల్డ్ పోర్న్ వీడియోలు చూసి సోషల్ మీడియాలో షేర్**
**ఇచ్చోడ, నేరడి గొండ పోలీస్ స్టేషన్ లలో 2 కేసులు**
**ఇద్దరు అరెస్ట్, రిమాండ్**
**ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పోక్సో కేసు కూడా న మోదు చేస్తాం**
**ఇలాంటి చర్యలను తెలంగాణ రాష్ట్ర సైబర్ టీం ద్వారా ప్రత్యే క దృష్టి**
**ఇచ్చోడ సీఐ బండారి రాజు**



**ఇచ్చోడ రూరల్, జూన్ 15, (ప్రజా జ్యోతి)** ప్రస్తుత ఆధునిక సమాజంలో సెల్ఫోన్ వాడకం ఇంటర్నెట్ వాడకం పెరిగిపోయిన సంద ర్భంగా యువకులు మంచి మా ర్గంలో కాకుండా చెడు మార్గం లో పయనిస్తూ వక్ర బుద్ధితో చెడు అలవాట్లను అలవర్చు కుంటున్నారని, అందులో భా గంగానే చైల్డ్ పోర్న్ వీడియోల ను ఇతరులకు పంపిస్తూ పైశా చిక ఆనందంలో మునిగి తేలు తున్నట్టు యువత సక్రమమైన మార్గంలో పయనించాలని ఇ చ్చోడ సీఐ బండారి రాజు తెలి పారు. ఈ సందర్భంగా ఇచ్చోడ సిఐ బండారి రాజు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవలి కాలంలో కొందరు వ్య క్తులు చైల్డ్ పోర్న్ వీడియోలు చూడటం, వాటిని సోషల్ మీ డియాలో అప్‌లోడ్ చేయడం, వివిధ సోషల్ మీడియా ఖాతా లలో షేర్ చేయడం, ఫార్వార్డ్ చేయడం వంటి చట్టవిరుద్ధమై న చర్యలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయ న తెలిపారు. ఇటువంటి చర్య లు చట్టరీత్యా నేరమని, వీటిని ఎంతమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు.ముఖ్యంగా చైల్డ్ పోర్నోగ్రఫీ చూడటం లేదా గూ గుల్‌లో వాటి కోసం వెతకడం వంటి చర్యలను జిల్లా పోలీస్ శాఖ తీవ్రంగా పరిగణిస్తుందని ఆయన స్పష్టం చేశారు. చైల్డ్ పోర్నోగ్రఫీ అనేది ఒక తీవ్రమైన నేరమని, దీనికి పాల్పడే వారి పై చట్ట ప్రకారం కఠినమైన పో క్సో కేసులు చేయబడతాయని హెచ్చరించారు. జిల్లాలో చైల్డ్ పోర్న్ వీడియోల ను చూసి, సోషల్ మీడియాలో షేర్ చేసిన వ్యక్తిపై ఇచ్చోడ, నేరడిగొండ పోలీస్ స్టేషన్ లలో 2 కేసులు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపా రు. పోర్న్ వీడియోలు చూడ టం, వాటిని తయారు చేయ డం, పంపిణీ చేయడం, ప్రచా రం చేయడం వంటి కార్యకలా పాలు సమాజంలో అసభ్యత ను వ్యాప్తి చేయడమే కాకుం డా, మహిళలు, పిల్లలు గౌర వాన్ని దిగజారుస్తాయని అన్నా రు. అంతేకాకుండా, ఇది సైబర్ నేరాల పరిధిలోకి వస్తుందని, సంబంధిత చట్టాల ప్రకారం కఠి నమైన శిక్షార్హమైన చర్యలకు దారితీస్తుంది.జిల్లాలో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారి పై సైబర్ క్రైమ్ ద్వారా నిందితు లను గుర్తించి, వారిపై తగిన కే సులు నమోదు చేయడం జరు గుతుందని తెలిపారు. 13 న సాయంత్రం 6 గంటలకు ఇ చ్చోడ పోలీస్ స్టేషన్ లో ఒక వ్యక్తి నిందితుడు ఠాకూర్ సూ ర్య సింగ్ ను అరెస్టు చేసి, రి మాండ్ కు తరలించడం జరి గిందని, నేరేడుగొండ పోలీస్ స్టేషన్ లో కుమారి గ్రామానికి చెందిన పోతగంటి రాకేష్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిం దని తెలిపారు. ఇతను పిల్లల పై జరుగు అత్యాచార వీడి యోలను సోషల్ మీడియాలో అప్లోడ్ చేసిన కారణంగా అత ని పై హైదరాబాద్ చైల్డ్ టిప్ లై న్ వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ కు తర లించినట్లు తెలిపారు. ప్రజ లం దరూ ఇటువంటి చట్టవిరుద్ధ మైన కార్యకలాపాలకు దూరం గా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియాను బాధ్యతాయుతం గా ఉపయోగించాలని, ఇటు వంటి తప్పుదోవ పట్టించే విష యాల పట్ల అప్రమత్తంగా ఉం డాలి" అని తెలిపారు. తల్లిదం డ్రులు కూడా తమ పిల్లల సోష ల్ మీడియా వినియోగంపై ని ఘా ఉంచాలని, వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూ చించారు. ఒకవేళ ఎవరైనా ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అం దించాలని కోరారు.

# జల దిగ్బంధంలో ఎస్సీ కాలనీ వాసులు

**ఇంటిలో నీరు చేరడంతో నిత్యాసరవస్తులు మునిగిపోవడంతో,**
**ఆకలి కేకలకు అలమట్టిస్తున్నారు.**
**స్పందించిన ప్రజా ప్రతినిధులు**





**వాంకిడి, జూన్ 15( ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలోని బంబారా గ్రామ పంచాయితీ పరిధిలో గల ఎస్సీ కాలనీలలో గత రాత్రి కురిసిన వర్షానికి 25 కుటుంబాలలో ఇండ్లలో చేరిన నీరు, అనే ప్రత్యేక కథనం రావడంతో, ఆదివారం రోజు స్థానిక కాంగ్రెస్ నాయకులు కదిలి వచ్చి, ఎస్సీ కాలనీలలో పర్యటించి, తమ సమస్యలను వారం రోజులలో పరిష్కరిస్తామని, వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గురనులే నారాయణ సందర్శించి, ఎస్సీ కాలనీలలో గత నాలుగు రోజుల నుండి వచ్చిన వార్తలకు స్పందించి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కి, డిసిసి జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావుకు తెలియజేయడంతో, వారి ఆదేశాల మేరకు ఆదివారం రోజు ఎస్సీ కాలనీలో పర్యటించి, వారి సమస్యలను తెలుసుకున్నారు, కానీ. గత ప్రభుత్వం చేపట్టిన డ్రైనేజీ పనులలో మా ఎస్సీ కాలనీ వాసులను పట్టించుకపోవడంతో, గత పది సంవత్సరాల నుండి వర్షపు నీరు ఇండ్లలో చేరడం, కాలనీవాసులు ఇబ్బంది పడడం, ఆకలి కేకలతో నిత్యవసర వస్తువులు వర్షపు నీళ్లలో తడిసిపోవడంతో, గత నాలుగు రోజుల నుండి , ఆకలి మంటతో అలమటిస్తున్న కాలనీ వాసులకు, ఏ అధికారి వచ్చి చూడకపోవడంతో, గత నాలుగు రోజుల నుండి పస్తులుగా ఉన్నారు,. ఏ అధికారి వచ్చేయన, ఏ ప్రజాప్రతినిధి, వచ్చి ఆయన ఆకలి బాధలు తీస్తారని వేయి కనులతో ఎదురుచూస్తున్న ఎస్సీ కాలనీవాసులు మనో ఆవేదన ఎవరికి చెప్పుకోవాలి,ఎన్నో మార్లు గ్రామ కార్యదర్శి కి, ఎంపీడీవో కు, విన్నపించిన మా సమస్యకు శ్వాశ త పరిష్కారం లభించకపోవడం. 10 సంవత్సరాల నుంచి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, తెలియజేసిన, పట్టించుకునే నాధుడు లేడు, కానీ ఎస్సీ కాలనీవాసులు ఉద్యమ కెరటం రిపోర్టర్ విభూతి శివశంకర్ ను సంప్రదించగా వెంటనే స్పందించి, ఇళ్లల్లో చేరిన నీళ్లు వార్త రాయడంతో కదిలిన ప్రజా ప్రతినిధులు. ఇప్పటికైనా.శ్వాశత పరిష్కారం లభించాలని, ఇళ్లల్లో చేరిన వర్షపు నీరుని ప్రత్యేక డ్రైనేజీ నిర్మిం చాలని, ఎస్సీ కాలనీవాసులు కోరుతున్నారు.

### సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా

# పోస్టులు చేయరాదు

**మొదటి పేజీ తరువాయి...**

మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు.ఏసామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్ , ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు..సోషల్ మీడియాలో ఇతరులు పెట్టిన పోస్టులను ఫార్వర్డ్ చేసేవారు గమనించి చేయాలని సూచించారు.



## నఖిలీ పత్తి విత్తనాలు పట్టివేత

**ప్రజాజ్యోతి జూన్ 15(చెన్నూర్)** భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత పత్తి విత్తనాలు కలిగి ఉన్న పలువురు వ్యక్తులను పట్టుకున్నట్లు భీమారం ఎస్సై శ్వేత పేర్కొన్నారు. ఆదివారం రోజున మండల కేంద్రంలోని బాల్క సుమన్ రోడ్డు సమీపంలో అన్నవేణి నర్సయ్య, పోలంపల్లి గ్రామ సమీపంలో సత్యనారాయణ, గుడిమల్ల శ్రీను అనే వ్యక్తుల వద్ద నఖిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లుగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని, మండల వ్యవసాయధికారి సుధాకర్ కు సమాచారం అందించగా, అవి గ్లయిసీడ్ విత్తనాలుగా గుర్తించి ఆయన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.



## శనిగారపు వినోద్.. బంబారా బాధితుడు

**వాంకిడి, జూన్ 15( ప్రజా జ్యోతి)** వాంకిడి మండలం బాంబర గ్రామ పంచాయతీ పరిధిలో గల ఎస్సీ కాలనీలో నివసిస్తు న్నాము, గత నాలుగు రోజుల నుంచి వచ్చిన భారీ వర్షాలకు మా ఇండ్లలో నీరు చేరి, నిత్యవసర సరుకులు పూర్తిగా తడిచిపోవడంతో గత నాలుగు రోజుల నుంచి పస్తులతో ఉన్నాము, నాకు దాదాపుగా 75 వేల వరకు ఆర్థిక నష్టం జరిగింది, కనీసం ఏ అధికారి, ఏ ప్రజా ప్రతినిధి, వచ్చి కాలనీవాసులను చూడకపోవడం విడ్డూరం. తక్షణమే ప్రభుత్వం స్పందించి తనకు జరిగిన నష్టపరిహానాన్ని చెల్లించాలని కోరుతున్నాను,

## పొన్నాల శంకర్ బంబర వరద బాధితుడు



వాంకిడి మండలం బంబర గ్రామంలోని గత నాలుగు రోజుల నుండి కురిసిన వర్షాలకు మా ఎస్సీ కాలనీలలో వర్షపు నీరు చేరి పగలు అనక రాత్రి అనక, ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని బ్రాంతులతో జీవనం సాగిస్తున్నాం, కనీసం గత నాలుగు రోజుల నుండి ఏ అధికారి అయిన, ప్రజా ప్రతినిధులు రాకపోవడం ఆశ్చర్యం కలిగే చేస్తుంది, మేము గిరిజనులమని ఇంత నిర్లక్ష్యమా, లేదా మా కాలనీ వాసులపై చిన్న చూప? వర్షపు నీళ్లతో చిన్నపిల్లలకు రోగాలు బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎస్సీ కాలనీలో డ్రైనేజ్ పనులను చేపట్టాలని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

